
గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, సీఐ అంబటి అంజనేయులు ఆధ్వర్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు ఆధ్వర్యంలో తుకారాంగేట్ మహేంద్ర హిల్స్ ఈస్ట్‌మారేడుపల్లి, తుకారాంగేట్ సాయినగర్, మారేడుపల్లి పరిసర ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ జవానులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నియోజక వర్గాలలో కంటోన్మెంట్, సికింద్రాబాద్ నియోజకవర్గాలు ఉండడంతో దాదాపు 9 కిలోమీటర్ల మేర ప్రధాన రోడ్లతో పాటు బస్తీల్లో గస్తీ తిరిగి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

సైకిల్ రైడింగ్‌తో పొల్యూషన్‌పై అవగాహన

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లో పొల్యూషన్ తగ్గించాలని కోరుతూ హైదరాబాద్ సైకిల్ రైడర్స్ రివల్యూషన్ ఆధ్వర్యంలో తుకారాంగేట్, సికింద్రాబాద్‌లకు చెందిన జ్ఞానేశ్వర్, తిరుపతి రెడ్డిలు శనివారం ఉదయం 5 గంటలకు


జ్ఞానేశ్వర్


తిరుపతి రెడ్డి

సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండు నుంచి సిద్దిపేట్‌కు సైకిల్ రైడ్‌కు వెళుతున్నామని జ్ఞానేశ్వర్ తెలిపారు. హైదరాబాద్‌లో పొల్యూషన్‌పై ప్రజల్లో అవగాహన అవసరమని, ఏ పనికైనా నడక అలవాటు చేసుకోవాలన్నారు. పొల్యూషన్‌పై ప్రచారం నిర్వహించేందుకు సిద్ధిపేట్‌కు సైకిల్ రైడ్ వెళుతున్నామని, తిరిగి రాత్రి సికింద్రాబాద్‌కు చేరుకుంటామని చెప్పారు. సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట్ రాకపోకలకు నాలుగు వందల కిలోమీటర్ల వరకు కూడా సైకిల్ రైడ్ చేస్తున్నట్లు తెలిపారు.


బోయిన్‌పల్లిలో 14 లక్షల రూపాయలు సీజ్

బోయిన్‌పల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ఓ కారులో ఆధారాలు లేకుండా తరలిస్తున్న 14 లక్షల రూపాయలను ఓ వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకుని ఐటీ అధికారులకు బోయిన్‌పల్లి పోలీసులు అప్పగించారు. ఎస్‌ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. త్వరలోనే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నందున బోయిన్‌పల్లి పోలీసులు ఈ నెల 8న అర్ధరాత్రి బేగంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీల్లో భాగంగా కేపీహెచ్‌బీకి చెందిన సంపత్‌రెడ్డి (69) కారును ఆపారు. అందులో సంపత్‌రెడ్డి తీసుకెళుతున్న 14 లక్షల రూపాయలకు సరైన పత్రాలు లేకపోవడం, పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకుని శనివారం ఐటీ అధికారులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కానిస్టేబుల్ పై దాడి.. ముగ్గురి అరెస్టు, రిమాండు

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఓ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన నిందితులను గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ ప్రాంతానికి చెందిన చరణ్ నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 7న రాత్రి 9 గంటల సమయంలో విధులు ముగించుకుని బైకుపై ఇంటికి వెళుతుండగా సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజారు వైపు రాగానే యాకత్‌పూర ప్రాంతానికి చెందిన మహ్మద్ ఫైజల్ (19), మహ్మద్ రాజ్ ఆలీఖాన్ (20), మహ్మద్‌షకీల్ ఆర్ రెహమాన్ (20)త్రిబుల్ రైడ్‌లో యాక్టీవా నడుపుతూ కానిస్టేబుల్ బైకును ఢీకొట్టారు. ఇద్దరి మధ్య మాటమాట పెరిగి ఘర్షణ పెద్దతి కావడంతో ముగ్గురు కలిసి కానిస్టేబుల్‌పై దాడి చేశారు. కానిస్టేబుల్ మొఖానికి తీవ్ర గాయాలయ్యాయి. ఒంటినిండ గాయాలయి కాలు, చెయ్యి విరిగి కింద పడిపోయాడు. ఆ సమయంలో నేరుగా అదే రోజు గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు సిసి ఫుటేజీల ఆధారంగా ఎట్టకేలకు శనివారం నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కేసు నమోదులో ఉంది.

కోర్టు కేసుల్లో అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ


కోర్టు కానిస్టేబుళ్లతో సమావేశమై సమీక్ష చేస్తున్న చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కోర్టు కేసుల్లో అప్రమత్తంగా ఉండాలని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ సూచించారు. శనివారం సాయంత్రం తన ఛాంబర్‌లో చిక్కడపల్లి ఏసీపీ డివిజన్ పరిధిలోని చిక్కడపల్లి, ముషీరాబాద్ కోర్టు కానిస్టేబుళ్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కోర్టు రెఫర్ కేసుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఏసీపీ కోర్టు కానిస్టేబుళ్లకు సూచించారు. పీఎస్‌లకు సంబంధించి కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నవాటిని వెంట వెంటనే పూర్తిచేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రెండు స్టేషన్ల పరిధిలో ఎన్ని కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? ఎన్ని కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించబడ్డాయి? లేటెస్ట్ కేసులు ఏంటి? వంటి విషయాలను ఆయన కోర్టు కానిస్టేబుల్లు, ఎస్‌హెచ్‌వోలు ఏరుకొండ సీతయ్య, రవిని అడిగి తెలుసుకున్నారు.

కేపీహెచ్‌బీలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత


కేపీహెచ్‌బీకాలనీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున సిబ్బంది

కూకట్‌పల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ అన్నారు. బాలాజీనగర్ డివిజన్ కేపీహెచ్‌బీకాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న మూడు నిర్మాణాలను కూల్చివేశారు. జీ ప్లస్ 2 అనుమతులతో ఆరు అంతస్తులు నిర్మిస్తున్నట్లు జోనల్ కమిషనర్ దృష్టికి రావడం తో చర్యలు చేపట్టారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ విభాగానికి చెందిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీం బృందం శనివారం కూల్చివేతలు చేపట్టింది. కాలనీలోని 1, 2, 4వ రోడ్లలోని మూడు అక్రమ నిర్మాణాలకు సంబంధించిన స్లాబ్‌లు, గోడలను కూల్చివేశారు. జీహెచ్ఎంసీ అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మించిన భవనాలపై కఠిన చర్యలు ఉంటామని జోనల్ కమిషనర్ హెచ్చరించారు. నిర్మాణదారులు జీహెచ్ఎంసీ అనుమతుల మేరకు నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

75 సంవత్సరాల నుంచి నివసిస్తున్న ఇళ్లను కూల్చడం అన్యాయం

చిక్కడపల్లి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): 75 సంవత్సరాలుగా దళితులు నివసిస్తున్న ఇళ్లను కోర్టు ఉత్తర్వుల పేరిట ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చివేయడం అన్యాయమని, దారుణమని ముషీరాబాద్ అసెంబ్లీ బీజేపీ కోకన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్ ఆరోపించారు. గాంధీనగర్ డివిజన్ స్వామివివేకానందనగర్ బస్తీ బాధితుడు వసంత్‌కుమార్ శనివారం రిలేదీక్ష చేపట్టారు. దీక్షను సాయంత్రం విరమింపచేసిన నవీన్‌గౌడ్ దీక్షలకు తమ సంఘీభావం ప్రకటించారు. ఎంబి కృష్ణ, ఆనంద్‌రావు, జ్ఞానేశ్వర్, సంపత్‌కుమార్, సునీత, ఇందు, పూజారేజ తదితర బాధితులు రిలేదీక్షలో పాల్గొన్నారు.


వసంత్‌కుమార్‌కు నిమ్మరసం ఇచ్చి రిలేదీక్ష విరమింపచేస్తున్న నవీన్‌గౌడ్

బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి మహర్దశ

- రూ. 4.40 కోట్లతో నూతన కల్యాణ, అన్నదాన మండపాలు
- కేంద్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో త్వరలో పనులు ప్రారంభం


కొత్తగా నిర్మించనున్న నూతన భవన నిర్మాణ నమూనా


ఎల్లమ్మ ఆలయం వెనుకాల ఉన్న పాత కల్యాణ మండపం

అమీర్‌పేట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయానికి మహర్దశ పట్టుకుంది. భక్తుల సౌకర్యార్థం అన్నదాన, కల్యాణ మండపాలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఎట్టకేలకు స్వదేశ్ దర్శన్ పథకంలో భాగంగా కేంద్ర టూరిజం శాఖ బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయం ప్రాంగాణంలో అన్నదాన, కల్యాణ మండప నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి గానూ రూ.4.40 కోట్లను మంజూరీ చేసింది. దీంతో బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయ ప్రాంతంలో రూపురేఖలు మారనున్నాయి. ఇప్పటికే బోనం కాంప్లెక్స్ వెనుకాల ఆధునిక హంగులతో మల్టీపర్పస్ పార్కింగ్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం బోనం కాంప్లెక్స్, వీఐపీ కాంప్లెక్స్ కల్యాణ మండపం ఉండగా.. దీని స్థానంలో అధునాతన సౌకర్యాలతో మూడు అంతస్తుల భవనం నిర్మాణం కానుంది.

కల్పించనున్న వసతులు..

బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ఉన్న బాబులాల్ అగర్వాల్ కల్యాణ మండపం స్థానంలో నూతనంగా నిర్మించనున్న భవనంలో పలు వసతులతో కూడిన సౌకర్యాలను కల్పించనున్నారు. ఈ మేరకు కేంద్ర టూరిజం శాఖ వివరాలను వెల్లడించింది. జీ ప్లస్ మూడు అంతస్తుల్లో నిర్మించనున్న ఈ భవనంలోని మొదటి అంతస్తులో 154 చదరపు అడుగు మీటర్లలో అన్నదానం హాల్, వంట గది, స్టోర్స్, హ్యాండ్ వాష్, తాగు నీటి సౌకర్యం కల్పించనున్నారు. రెండో అంతస్తులో కూడా అన్నదానం హాల్, కిచెన్, తాగు నీటి సౌకర్యం, మూడో అంతస్తులో ఫలహార శాల (కెఫెటేరియా), క్యాంటీన్, కిచెన్, హ్యాండ్‌వాష్, తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. ఇక గ్రౌండ్ ఫ్లోర్‌లో స్త్రీ, పురుషులకు వేరువేరుగా బయోటాయిలెట్లు నిర్మించనున్నారు. తీర్థయాత్ర టికెట్ కౌంటర్, ఏటీఎం సౌకర్యం, ఇదే ఫ్లోర్‌లో టూ వీలర్లకు పార్కింగ్ సౌకర్యం, కూర్చునేందుకు బెంచీలు, లిఫ్ట్ సౌకర్యం, వేచి ఉండే గదితోపాటు ఆటోమేటిక్ ఫైర్ అలారం సిస్టమ్, రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానాళ్లు, వర్షపు నీటి గుంతలు, డ్రైనేజీ పైప్ లైన్, ప్రహరీ గోడ, గేట్లు, వాటర్ సంపు, ఓవర్ హెడ్ ట్యాంక్, డస్ట్ బీన్, వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, సైన్ బోర్డులతో పాటు ఆధునిక సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

హైదరాబాద్ విద్యార్థులు తెలివైన వాళ్లు..


గ్లోబల్ ట్రీ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో మల్లారెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మన విద్యార్థులు తెలివైన వారు. నైపుణ్యమూ ఎక్కువే! మన తెలుగు పిల్లల ఇంగ్లిష్ నైపుణ్యంగానీ, నాలెడ్జ్‌గానీ మిగిలిన దేశాల పిల్లల్లో పెద్దగా కనిపించదు. మన వాళ్లు ఇంగ్లిష్ మాట్లాడితే ప్రపంచంలో ఎక్కడి వారికైనా అర్థమవుతుంది. అదే చైనా, జపాన్ లాంటి దేశాల వారు మాట్లాడితే అర్థం చేసుకోవాల్సి వస్తుంది. మనవాళ్లకు చక్కటి అవకాశాలు అందిస్తే చాలు, వారు ఎదిగిపోతారు అని అన్నారు మాజీ మంత్రి మల్లారెడ్డి. గ్లోబల్ ట్రీ సంస్థ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ ఆలపాటి మాట్లాడుతూ.. దాదాపు 50 యూనివర్సిటీల ప్రతినిధులు ఇక్కడ పాల్గొన్నారన్నారు. బ్యాంకులు, హాస్టల్స్, ట్రావెల్ ప్రతినిధులు కూడా ఇక్కడ పాల్గొన్నారంటూ ఆన్ ద స్పాట్ స్కాలర్‌షిప్‌లు కూడా ఇక్కడ ఆఫర్ చేస్తున్నామని తెలిపారు. అలాగే, వీసా ఫీజు మినహాయింపులను కూడా అందించామన్నారు. కార్యక్రమంలో సీబీఐటీ ప్రొఫెసర్, ప్లేస్‌మెంట్స్ హెడ్ ఎన్ఎల్ఎన్‌రెడ్డి, సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీవీ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో కాంగ్రెస్ గెలుపు చరిత్రాత్మక అవసరం

కాంగ్రెస్‌తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది: రాష్ట్ర ఆర్టీఐ మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీఐ మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు

పంజాగుట్ట,మార్చి9(ఆంధ్రజ్యోతి): దేశంలో వచ్చే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చరిత్రాత్మక అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీఐ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార హక్కు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మధుకుమార్ అధ్యక్షతన శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో 'సమాచార హక్కు చట్టం అమలు తీరు- ఎదురవుతున్న సవాళ్ళు - పరిష్కార మార్గాలు' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, గృహహింస చట్టం, పోక్సో చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టారని డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. రాహుల్‌గాంధీ విజన్ ఉన్న నాయకుడని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. కానీ నేటి పాలకులు ఆ చట్టాలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల గొంతు వినిపించకుండా, కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఆగడాలను అరికట్టాలని అన్నారు. కొంతమంది ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిని మేధావి వర్గం తిప్పికొట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ డా. వి.వి రావు, మాజీ చీఫ్ ఇంజనీర్ ఎం.ఏ కరీం,పిట్టల ఈదయ్య పెరిక అభిలాష్, నజీర్, లుమన్, వంగాల మల్లేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలి

- రాజ్యాంగ విరుద్ధమైన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ జీవో 16ను రద్దు చేయాలి
- నిరుద్యోగ జేఏసీ(ఓయూ), ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి, నిరుద్యోగ జేఏసీ నాయకులు

పంజాగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల పట్ల శాపంగా పరిణమించిన జీవో నెంబర్ 16ను రద్దుచేసి టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ జేఏసీ(ఓయూ), ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేశాయి. శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ చైర్మన్ శంకర్, సమితి అధ్యక్షుడు సైదులురెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల నుంచి విద్యారంగం సామాజిక విధ్వంసానికి గురైందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను టీఎస్పీఎస్సీ ద్వారా ఎప్పుడు భర్తీ చేస్తారని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే గత ప్రభుత్వం జీవో 16 ద్వారా 5544 జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను క్రమబద్ధీకరణ చేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందన్నారు. ఈ నియామకాల్లో సహజ నియామక ప్రక్రియకు తిలోదకాలిస్తూ ఎలాంటి నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాత పరీక్ష, మెరిట్ లిస్ట్, ఇంటర్వ్యూ లాంటి వాటిని పాటించలేదన్నారు. గతంలో దేశ అత్యున్నత న్యాయస్థానం, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎలాంటి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదని, అది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 16, 21లకు విరుద్ధమని స్పష్టంగా తీర్పు ఇచ్చిందని వారు గుర్తు చేశారు. ఇటీవలి కాలంలో పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తదితర రాష్ట్రాల హైకోర్టులు కూడా ఇదే తీర్పును సమర్థిస్తూ తీర్పునిచ్చాయని అన్నారు. గత సంవత్సరం మే 4న రాష్ట్ర హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు ఇవ్వవద్దని మధ్యంతర ఆదేశాలు వెలువరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జీవో 16ను రద్దుచేసి డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. క్రమబద్ధీకరణ జరిగిన కాంట్రాక్ట్ లెక్చరర్లలో చాలా మంది అర తలు లేకున్నా నకిలీ సర్టిఫికెట్లు, దొంగ డాక్టరేట్ పట్టాలతో నియామకం అయ్యారన్నారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు సత్యనారాయణ, ఖలీల్, బ్రహ్మాచారి, సురేందర్, బాలకృష్ణ, బాబు, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి వేడుకలు


ఖైరతాబాద్ రామలింగేశ్వరాలయంలో జాగరణ పూజలు నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి

ఖైరతాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): శివనామస్మరణల మధ్య మహాశివరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి. ఖైరతాబాద్ ప్రభుత్వ ముద్రణాలయం ఎదురుగా ఉన్న రామలింగేశ్వరాలయంలో జాగరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో సాగింది. శివలింగానికి ఖైరతాబాద్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డితో పాటు పలువురు నాయకులు పూజలు నిర్వహించారు.

వైభవంగా లింగోద్భవ కాలాభిషేకం..

రాజ్‌నగర్ హనుమాన్ దేవాలయంలోని శివాలయంలో శివరాత్రి జాగరణ వైభవంగా జరిగింది. ఉపవాస దీక్షల అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవం ఆలయ ప్రధానార్చకులు రంగరాజాచార్యుల నేతృత్వంలో కనుల పండువగా సాగింది. అనంతరం 11.40 నుంచి అర్ధరాత్రి అనంతరం వరకు లింగోద్భవకాల అభిషేకం వందలాది మంది భక్తుల చేతుల మీదుగా జరిగింది. ఇందులో 51 లీటర్ల పాలతో పాటు పంచామృత పదార్థాలు వినియోగించారు. తెల్లవారు జాము వరకు ఆలయంలో శివనామ స్మరణ, భక్తిగీతాలతో మారుమోగింది. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటైన శివుడి విగ్రహం వద్ద స్థానికులు పూజలు చేసి కుటుంబాల సమేతంగా ఫొటోలు దిగారు.

సొంతూరికి వెళ్తూ.. మృత్యువాత

చందానగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సొంతూరికి వెళతానని ఇంటి నుంచి బయల్దేరిన ఓ వ్యక్తి మృత్యువాత పడ్డారు. ఈ సంఘటన చందానగర్ పీఎస్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని కలబురిగి పట్టణానికి చెందిన రామలింగప్ప(55) ఐదేళ్ల క్రిందట జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చాడు. భార్య, కుమార్తెతో కలిసి రాజీవ్ గృహకల్ప అపార్ట్‌మెంట్‌లో ఉంటూ కూలీపని చేసుకుంటున్నాడు. కొంతకాలంగా రామలింగప్ప తాగుడుకు బానిసయ్యాడు. శుక్రవారం మద్యం సేవించిన రామలింగప్ప, తనకు ఇక్కడ ఉండడం ఇష్టం లేదని, సొంతూరికి వెళతానని కూతురికి చెప్పి వెళ్లాడు. ఊరికి వెళతానని చెప్పిన భర్త నుంచి ఫోన్ రాకపోవడంతో అతని భార్య శనివారం సొంతూరిలో ఉన్న బంధువులకు ఫోన్ చేసి రామలింగప్ప గురించి వాకబు చేయగా అక్కడికి రాలేదని వారు సమాదానం చెప్పారు. దీంతో తల్లి, కూతురు కలిసి తమ నివాసానికి చుట్టుపక్కల రామలింగప్ప గురించి వెతికారు. లింగంపల్లి నుంచి పాపిరెడ్డి కాలనీకి వెళ్లే రహదారి పక్కనే ఉన్న మురుగుకాల్వలో శవమై కనిపించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

కనుల పండువగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు


చిన్న శేష వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

బంజారాహిల్స్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం శ్రీవారిని చిన్న శేష వాహనంపై, సాయంత్రం హంస వాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. వేసవి కావడంతో భక్తులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


ఆల్ ఇండియా ఓపెన్‌బ్రిడ్జ్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సినీనటుడు నిఖిల్

ఎఫ్ఎన్‌సీసీలో ఆల్ ఇండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్

బంజారాహిల్స్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో 12వ ఆల్ ఇండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్ పోటీలు శనివారం మొదలయ్యాయి. సినీ నటుడు నిఖిల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ.. క్రీడల్లో అనేక మంది రాణించి సత్తా చాటుతున్నారన్నారు. క్రీడాకారులను కలవడం ఆనందంగా ఉందని, యువకులు బ్రిడ్జ్ లాంటి టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఎఫ్ఎన్‌సీసీ ప్రధాన కార్యదర్శి ముళ్లపూడి మోహన్ మాట్లాడుతూ.. 68 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఆదివారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముంబై మాస్టర్స్ ఇండియన్ బాడ్మింటన్ లీగ్ ఫ్రాంచైజీ కో నిర్వాహకుడు చాముండేశ్వరనాథ్, ఎఫ్ఎన్‌సీసీ ఉపాధ్యక్షులు తుమ్మల రంగారావు, సంయుక్త కార్యదర్శి వీఎస్ఎస్ పెద్దిరాజు, ఏడిద సతీష్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గోపీనాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మధురానగర్ ప్రజలు

మధురానగర్ నూతన కమిటీని ఏకపక్షంగా ఎన్నుకున్నారు

బోరబండ, మార్చి 9(ఆంధ్రజ్యోతి): బస్తి ప్రజలకు, ప్రస్తుత పాలకమండలి ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా మధురానగర్ సంక్షేమసంఘం పేరుతో నూతన కమిటీని ఏకపక్షంగా ఎన్నుకున్నారని ప్రస్తుత సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలసి ప్రస్తుత పాలకమండలి ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చారు. ఆదివారం బస్తిలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారని, మెజార్టీ బస్తి ప్రజల మద్దతు మేరకే కమిటీ కొనసాగుతుందన్నారు. ఎమ్మెల్యేని కలసిన వారిలో పలువురు బస్తి ప్రజలు ఉన్నారు.

గర్భిణులు ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఎర్రగడ్డ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నీలిమ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ అన్నారు. శనివారం పీఆర్‌నగర్‌లోని నీలిమ హాస్పిటల్‌లో గర్భిణీలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా పేద గర్భిణులకు ప్రతి నెల 9న ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చేయూతనందిస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి హాజరైన సుమారు 250 మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది ప్రభాకర్ శివ, ప్రసాద్, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


సంస్కార్ ది లైవ్ స్కూల్‌లో జరిగిన మహిళా దినోత్సవంలో మహిళలు

మహిళలు పురోగతి సాధించడానికి విద్య ఒక సాధనం

ఎర్రగడ్డ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మహిళా మణులు పురోగతిని సాధించడానికి విద్య ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని సంస్కార్ ది లైఫ్ స్కూల్ ఫౌండర్ సీఈవో మోహన వంశీ అన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైవ్ స్కూల్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు విద్యలో ప్రావీణ్యతను సంపాదించుకుంటే వారు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్యతో మహిళలు సాధికారతను సంపాదించుకున్నారన్నారు. ఈ సందర్భంగా క్విజ్, స్కిల్ డెవలప్‌మెంట్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని కూలి మృతి

బర్కత్‌పుర, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని కూలి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కందిగల్ గేట్ వద్ద నివాసం ఉంటున్న రాణాప్రతాప్(22) కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కందిగల్ గేట్ రైల్వేస్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి..

బౌద్ధనగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. రెండురోజుల క్రితం జామై ఉస్మానియా రోడ్డు పక్కన సుమారు 30-35సంవత్సరాల యాచకుడు పడి ఉన్నాడని పోలీసులకు సమాచారమందింది. పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ యాచకుడు శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వారాసిగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

మహిళా జర్నలిస్టులకు కేర్ ఆస్పత్రిలో వైద్య శిబిరం

ముషీరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్ కేర్ ఆస్పత్రిలో శనివారం నుంచి మహిళా జర్నలిస్టులకు స్వల్ప రుసుంతో ఈనెల 31 వరకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు ముషీరాబాద్ కేర్ ఆస్పత్రి మీడియా సెల్ ఇన్‌చార్జి సతీష్ తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన మహిళలు, మహిళా జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో ర్యాండమ్ బ్లడ్‌షుగర్, బీపీ, ఈఎస్ఆర్, రక్త పరీక్షలు, యూరిన్ పరీక్షలు, థైరాయిడ్, అల్ట్రాసౌండ్, బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మహిళలకు తదితర వ్యాధులను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.



గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, సీఐ అంబటి అంజనేయులు ఆధ్వర్యంలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు ఆధ్వర్యంలో తుకారాంగేట్ మహేంద్రహిల్స్ ఈస్ట్‌మారేడుపల్లి, తుకారాంగేట్ సాయినగర్, మారేడుపల్లి పరిసర ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ జవానులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నియోజక వర్గాలలో కంటోన్మెంట్, సికింద్రాబాద్ నియోజకవర్గాలు ఉండడంతో దాదాపు 9 కిలోమీటర్ల మేర ప్రధాన రోడ్లతో పాటు బస్తీలో గస్తీ తిరిగి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

కానిస్టేబుల్ పై దాడి .. ముగ్గురి అరెస్టు, రిమాండు

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : ఓ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన నిందితులను గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామంతాపూర్ ప్రాంతానికి చెందిన చరణ్ నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 7న రాత్రి 9 గంటల సమయంలో విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళుతుండగా సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజారు వైపు రాగానే యాకత్‌పురా ప్రాంతానికి చెందిన మహ్మద్ ఫైజల్ (19), మహ్మద్ రాజ్ ఆలీఖాన్(20), మహ్మద్‌షకీల్ ఆర్.రెహమాన్(20) త్రిబుల్ రైడ్‌లో యాక్టీవా నడుపుతూ కానిస్టేబుల్ బైకును ఢీకొట్టారు. ఇద్దరి మధ్య మాటలు యుద్ధం జరిగినప్పటికీ మాటమాట పెరిగి ఘర్షణ పెద్దది కావడంతో ముగ్గురు కలిసి కానిస్టేబుల్‌పై దాడిచేశారు. కానిస్టేబుల్ మోఖానికి తీవ్ర గాయం, వంటి నిండా గాయాలు, కాలు, చెయ్యి విరిగి కింద పడిపోయాడు. ఆ సమయంలో నేరుగా అదే రోజు గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా ఎట్టకేలకు శనివారం నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ముగ్గురినీ అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కేసు నమోదులో ఉంది.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

బౌద్ధనగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. రెండు రోజుల క్రితం జామై ఉస్మానియా రోడ్డు పక్కన సుమారు 30-35సంవత్సరాల యాచకుడు పడి ఉన్నాడని పోలీసులకు సమాచారమందింది. పోలీసులు అతనిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ యాచకుడు శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వారాసిగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

బోయిన్‌పల్లిలో .. రూ.14 లక్షలు సీజ్

బోయిన్‌పల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ఓ కారులో ఆధారాలు లేకుండా తరలిస్తున్న 14లక్షల రూపాయలను ఓ వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం చేసుకుని ఐటి అధికారులకు అప్పగించిన బోయిన్‌పల్లి పోలీసులు. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం త్వరలోనే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నందున బోయిన్‌పల్లిపోలీసులు ఈ నెల 8న అర్ధరాత్రి బేగంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీల్లో భాగంగా కెపిహెచ్‌బికి చెందిన సంపత్‌రెడ్డి (69) కారును ఆపారు. అందులో సంపత్‌రెడ్డి తీసుకెళుతున్న 14 లక్షల రూపాయలకు సరైన పత్రాలు లేకపోవడం, పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకుని శనివారం ఐటి అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి అదృశ్యం

జవహర్‌నగర్, మార్చి, 9 (ఆంధ్రజ్యోతి): తనను ప్రేమించిన వ్యక్తితో వెళ్లిపోతున్నా అని ఫోన్‌లో తల్లికి సమాచారం ఇచ్చిన యువతి తిరిగి ఇంటికి రాని సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రానికి చెందిన పూర్ణచంద్ర పరిచయ భార్య గీతా పరిచయ కూతురుతో కలిసి జవహర్‌నగర్‌లోని సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌లో నివాసం ఉంటున్నారు. జార్ఖండ్‌లో విధులు నిర్వహిస్తున్న పూర్ణచంద్రకు జర్వం వచ్చిందని జనవరి 16న తన భర్తను చూసేందుకు గీత జార్ఖండ్ వెళ్లింది. గీత జార్ఖండ్ వెళ్లిన రోజే ఆమె కూతురు స్వప్న(26) తల్లికి ఫోన్‌చేసి తన ప్రేమికుడు ఒడిశాకు చెందిన మింటూ వద్దకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిపోయింది. గత కొద్ది రోజులుగా స్వప్న నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఇన్‌స్పెక్టర్ శంకర్‌ను సత్కరిస్తున్న వారాసిగూడ పోలీస్‌స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది

ఇన్‌స్పెక్టర్ శంకర్‌కు వీడ్కోలు

బౌద్ధనగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): వారాసిగూడ పోలీస్‌స్టేషన్ మొట్టమొదటి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళుతున్న శంకర్‌ను ఎస్సైలు, సిబ్బంది, వివిధ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. వారాసిగూడ పోలీస్ స్టేషన్‌లో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శంకర్‌కు శాలువాలు కప్పి, పూలదండలు వేసి ఘనంగా సత్కారించారు. నూతనంగా ఏర్పాటుచేసిన వారాసిగూడ పోలీస్ స్టేషన్‌కు శంకర్ మొదటి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, పోలీస్‌స్టేషన్‌ను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. గత సంవత్సరం మే 18వ తేదీ బాధ్యతలు చేపట్టి సుమారు పదినెలలు పాటు పనిచేశారు. పదినెలలు పాటు తనతో పనిచేసిన ఎస్సైలు, సిబ్బందికి ఇన్‌స్పెక్టర్ కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై సుధాకర్, ఎస్ఐలు ప్రకాశ్‌రెడ్డి, సునీత, మాజీ కార్పొరేటర్ కందినారాయణ, టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్, కుమార్, బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి రాజేష్, పాకసాయి, ఉండేటి సచిన్, బాబా తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి మహర్దశ

- రూ. 4.40 కోట్లతో నూతన కల్యాణ, అన్నదాన మండపాలు
- కేంద్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో త్వరలో పనులు ప్రారంభం



కొత్తగా నిర్మించనున్న నూతన భవన నిర్మాణ నమూనా



ఎల్లమ్మ ఆలయం వెనుకాల ఉన్న పాత కల్యాణ మండపం

అమీర్‌పేట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయానికి మహర్దశ పట్టుకుంది. భక్తుల సౌకర్యార్థం అన్నదాన, కల్యాణ మండపాలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఎట్టకేలకు స్వదేశ్ దర్శన్ పథకంలో భాగంగా కేంద్ర టూరిజం శాఖ బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయం ప్రాంగాణంలో అన్నదాన, కల్యాణ మండప నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి గానూ రూ.4.40కోట్లను మంజూరీ చేసింది. దీంతో బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయ ప్రాంతంలో రూపురేఖలు మారనున్నాయి. ఇప్పటికే బోనం కాంప్లెక్స్ వెనుకాల ఆధునిక హంగులతో మల్టీపర్పస్ పార్కింగ్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం బోనం కాంప్లెక్స్, వీఐపీ కాంప్లెక్స్, కల్యాణ మండపం ఉండగా.. దీని స్థానంలో అధునాతన సౌకర్యాలతో మూడు అంతస్తుల భవనం నిర్మాణం కానుంది.

కల్పించనున్న వసతులు..

బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ఉన్న బాబులాల్ అగర్వాల్ కల్యాణ మండపం స్థానంలో నూతనంగా నిర్మించనున్న భవనంలో పలు వసతులతో కూడిన సౌకర్యాలను కల్పించనున్నారు. ఈ మేరకు కేంద్ర టూరిజం శాఖ వివరాలను వెల్లడించింది. జీ ప్లస్ మూడు అంతస్తుల్లో నిర్మించనున్న ఈ భవనంలోని మొదటి అంతస్తులో 154 చదరపు అడుగు మీటర్లలో అన్నదానం హాల్, వంట గది, స్టోర్స్ హ్యాండ్ వాష్, తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. రెండో అంతస్తులో కూడా అన్నదానం హాల్, కిచెన్, తాగునీటి సౌకర్యం, మూడో అంతస్తులో ఫలహార శాల (కెఫెటీరియా), క్యాంటీన్, కిచెన్, హ్యాండ్ వాష్, తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. ఇక గ్రౌండ్ ఫ్లోర్‌లో స్త్రీ, పురుషులకు వేరువేరుగా బయో టాయిలెట్లు నిర్మించనున్నారు. తీర్థయాత్ర టికెట్ కౌంటర్, ఏటీఎం సౌకర్యం, ఇదే ఫ్లోర్‌లో టూ వీలర్లకు పార్కింగ్ సౌకర్యం, కూర్చునేందుకు బెంచీలు, లిఫ్ట్ సౌకర్యం, వేచి ఉండే గదితోపాటు ఆటోమేటిక్ ఫైర్ అలారం సిస్టమ్, రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానాళ్లు, వర్షపు నీటి గుంతలు, డ్రైనేజీ పైప్‌లైన్, ప్రహరీ గోడ, గేట్లు, వాటర్ సంపు, ఓవర్ హెడ్ ట్యాంక్, డస్ట్ బీన్, వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, సైన్ బోర్డులతో పాటు ఆధునిక సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



మహిళాదినోత్సవ వేడుకలకు హాజరైన ఇన్‌స్పెక్టర్ రాజు, కార్పొరేటర్ హేమలత

పద్మారావునగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, నేటి సమాజంలో ఉన్న లింగ వివక్షతలను అధిగమించి తమ సామర్థ్యాలతో ముందుకు సాగాలని గాంధీ నగర్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ డి.రాజు అన్నారు. బన్సీలాల్ పేట్, చాచానెహ్రూ నగర్‌లోని రెయిన్‌బో హోమ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కమ్యూనిటీ కేర్ లెర్నింగ్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజు మాట్లాడుతూ... ఒక కుటుంబాన్ని సమర్థవంతంగా నడిపే మహిళలు దేశానికి సారథ్యం వహించే స్థాయికి చేరుకున్నారని అన్నారు.

కార్పొరేటర్ కే.హేమలత మాట్లాడుతూ... మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఈ రోజుల్లో అనేక అవకాశాలు ఉన్నాయని అన్నారు. రెయిన్‌బో హోమ్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూరాధ మాట్లాడుతూ బస్తీలలో నివసించే బాలికలకు ఆశ్రయం కల్పించడం, ట్యూషన్ చెప్పడం, ఉపాధి నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం లాంటి కార్యక్రమాలను పీసీపీసీ ప్రతినిధి అంబిక, రెయిన్‌బో హోమ్స్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీలత, కళావతి, సంధ్య, టీచర్లు, వెంకటలక్ష్మి, భారతి, ఫాహిమిద, రహిసా, దేవస్వప్న, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బి.శ్రీలక్ష్మి, మాధవి, విజయపాల్, రమేశ్ పాల్గొన్నారు.



రాష్ట్రపతి నిలయంలో .. ఘనంగా మహిళా దినోత్సవం

తిరుమలగిరి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రపతి నిలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ డాక్టర్ నిఖత్ జహాన్ పాల్గొన్నారు. సుమారు 800 మంది పౌరులతో పాటు ఎన్‌సీసీ కేడెట్స్ హాజరు అయ్యారు. అనంతరం చేనేత, హస్తకళల ఉత్పత్తులను పరిశీలించారు.

సైకిల్ రైడింగ్‌తో పొల్యూషన్‌పై అవగాహన



జ్ఞానేశ్వర్



తిరుపతి రెడ్డి

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : హైద్రాబాద్‌లో పొల్యూషన్ తగ్గించాలని కోరుతూ హైద్రాబాద్ సైకిల్ రైడర్స్ రివల్యూషన్ ఆధ్వర్యంలో తుకారాంగేట్, సికింద్రాబాద్‌లకు చెందిన జ్ఞానేశ్వర్, తిరుపతి రెడ్డిలు శనివారం ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండు నుంచి సిద్దిపేట్‌కు సైకిల్ రైడ్‌కు వెళుతున్నామని జ్ఞానేశ్వర్ తెలిపారు. హైద్రాబాద్‌లో పొల్యూషన్‌పై ప్రజల్లో అవగాహన అవసరమని, ఏ పనికైనా నడక అలవాటు చేసుకోవాలన్నారు. పొల్యూషన్‌పై ప్రచారం నిర్వహించేందుకు సిద్ధిపేట్‌కు సైకిల్ రైడ్ వెళుతున్నామని, తిరిగి రాత్రి సికింద్రాబాద్‌కు చేరుకుంటామని చెప్పారు. సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట్ రాకపోకలకు నాలుగు వందల కిలోమీటర్ల వరకు కూడా సైకిల్ రైడ్ చేస్తున్నట్లు తెలిపారు.

సీఎం సభకు వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

మచ్చబొల్లారం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కండ్లకోయలో ఏర్పాటు చేసిన సీఎం సభకు అల్వాల్ సర్కిల్ నుంచి కాంగ్రెస్ శేణులు భారీగా తరలివెళ్లారు. ఎన్‌హెచ్ 44 పై ప్యారడైజ్ జంక్షన్ నుంచి సుచిత్ర వరకు 1580 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన డబుల్ డెక్కర్ కారిడార్‌కు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండ్లకోయలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పిలుపు మేరకు అల్వాల్ సర్కిల్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణంలో భాగంగా తొలుత ఎలివేటెడ్ కారిడార్ నిర్మించి, అనంతరం మెట్రో మార్గాన్ని నిర్మించనున్నారని తద్వారా జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గి ఇక్కడి ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కారాడార్ నిర్మాణం వల్ల మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, మేడ్చల్ తదితర ప్రాంత వాసులకు ఎంతగానో లబ్ది చేకూరుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తికాకుండానే ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీశైలంయాదవ్, రాజనర్సింహారెడ్డి, శకుంతల పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

శామీర్‌పేట, మార్చి 9 : సాంఘీక సంక్షేమ డిగ్రీ మహిళా కళాశాలలో చేరుటకు ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ శనివారం కోరారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీజీఆర్‌డీసీ - సెట్(సీఈటీ)- 2024 ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు, ప్రస్తుతం ఎగ్జామ్స్ రాస్తున్న ఆసక్తి గల విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం చదివేందుకుగాను ఏప్రిల్ 12లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కళాశాల్లో ఉచిత విద్యతో పాటు ఉచిత వసతి ఉంటుందన్నారు. శామీర్‌పేటలోని కళాశాలలో బీఎస్సీ హానర్స్ కంప్యూటర్ సైన్స్ 4 సంవత్సరాల కోర్సు, సిరిసిల్ల కాలేజీలో బీఎస్సీ హానర్స్, డిసింగ్ అండ్ టెక్నాలజి 4 సంవత్సరాల కోర్సు, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ (సీబీసీఎస్), సబ్ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ జీయోలజి, బీఎస్సీ లైఫ్ సైన్స్ (సీబీసీఎస్), సబ్ మైక్రోబయోలాజి, బయో టెక్నాలాజి, బోటని, జీయోలాజి, కెమిస్ట్రి, బి.కామ్ సీఏ, బి.కామ్ బీఏ, బీఏ అండ్ బీబీఏ కోర్సులు కలవని తెలిపారు.

పై కోర్సులకు దరఖాస్తు చేసుకోనే విద్యార్థులకు సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000, పట్టణ ప్రాంతాల్లో వారికి రూ.2లక్షలు ఉండాలని చెప్పారు. పైన తెలిపిన దరఖాస్తులకు ఏప్రిల్ 28 ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఉంటుందని, ఏప్రిల్ 12లోపు కళాశాల వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి



మృతిచెందిన మల్లేష్

మేడ్చల్ టౌన్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లో శనివారం చోటుచేసుకున్న వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతిచెందారు. మరికొందరు గాయపడ్డారు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ చెక్‌పోస్టు సమీపంలో ఆటో బోల్తా పడి వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పటాన్‌చెరు బండ్లగూడకు చెందిన మల్లేష్ (40) శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి సిద్దిపేట జిల్లా కొమురవెల్లి ఆలయానికి బయలుదేరగా చెక్‌పోస్టు సమీపంలోని ఆటో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. దీంతో మల్లేష్ అక్కడికక్కడే మృతిచెందగా ఆటోలో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌పై నుంచి కింద పడి ..

మేడ్చల్ టౌన్: బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా కొల్తూరు గ్రామానికి చెందిన బాబు శంకర్(40) శుక్రవారం రాత్రి తన బైక్‌పై ఇంటికి వెళ్తుండగా సోమారం గ్రామం వద్ద బైక్ స్కిడ్ అయింది. దీంతో బైక్ జారీ రోడ్డు డివైడర్‌కు ఢీకొనడంతో శంకర్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలి


- రాజ్యాంగ విరుద్ధమైన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ జీవో 16ను రద్దు చేయాలి
- నిరుద్యోగ జేఏసీ (ఓయూ), ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ సమితి, నిరుద్యోగ జేఏసీ నాయకులు

పంజాగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల పట్ల శాపంగా పరిణమించిన జీవో నెంబర్ 16ను రద్దుచేసి టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ జేఏసీ (ఓయూ), ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేశాయి. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ చైర్మన్ శంకర్, సమితి అధ్యక్షుడు సైదులురెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల నుంచి విద్యా రంగం సామాజిక విధ్వంసానికి గురైందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను టీఎస్పీఎస్సీ ద్వారా ఎప్పుడు భర్తీ చేస్తారని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే గత ప్రభుత్వం జీవో 16 ద్వారా 5544 జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను క్రమబద్ధీకరణ చేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందన్నారు. ఈ నియామకాల్లో సహజ నియామక ప్రక్రియకు తిలోదకాలిస్తూ ఎలాంటి నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాత పరీక్ష, మెరిట్ లిస్ట్, ఇంటర్వ్యూ లాంటి వాటిని పాటించలేదన్నారు. గతంలో దేశ అత్యున్నత న్యాయస్థానం, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎలాంటి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదని, అది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 16, 21లకు విరుద్ధమని స్పష్టంగా తీర్పు ఇచ్చిందని వారు గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తదితర రాష్ట్రాల హైకోర్టులు కూడా ఇదే తీర్పును సమర్థిస్తూ తీర్పునిచ్చాయని అన్నారు. గత సంవత్సరం మే 4న రాష్ట్ర హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు ఇవ్వొద్దని మధ్యంతర ఆదేశాలు వెలువరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జీవో 16ను రద్దుచేసి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. క్రమబద్ధీకరణ జరిగిన కాంట్రాక్ట్ లెక్చరర్లలో చాలామంది అర్హతలు లేకున్నా నకిలీ సర్టిఫికెట్లు, దొంగ డాక్టరేట్ పట్టాలతో నియామకం అయ్యారన్నారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు సత్యనారాయణ, ఖలీల్, బ్రహ్మచారి, సురేందర్, బాలకృష్ణ, బాబు, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



చిన్న శేష వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

బంజారాహిల్స్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం శ్రీవారిని చిన్న శేష వాహనంపై, సాయంత్రం హంస వాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. వేసవి కావడంతో భక్తులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఆల్ ఇండియా ఓపెన్‌బ్రిడ్జ్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సినీనటుడు నిఖిల్

ఎఫ్ఎన్‌సీసీలో ఆల్ ఇండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్

బంజారాహిల్స్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో 12వ ఆల్ ఇండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్ పోటీలు శనివారం మొదలయ్యాయి. సినీ నటుడు నిఖిల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ.. క్రీడల్లో అనేకమంది రాణించి సత్తా చాటుతున్నారన్నారు. క్రీడాకారులను కలవడం ఆనందంగా ఉందని, యువకులు బ్రిడ్జ్ లాంటి టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఎఫ్ఎన్‌సీసీ ప్రధాన కార్యదర్శి ముళ్లపూడి మోహన్ మాట్లాడుతూ.. 68 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఆదివారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముంబై మాస్టర్స్ ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్ ఫ్రాంచైజీ కో నిర్వాహకుడు చాముండేశ్వరనాథ్, ఎఫ్ఎన్‌సీసీ ఉపాధ్యక్షులు తుమ్మల రంగారావు, సంయుక్త కార్యదర్శి వీఎస్ఎస్ పెద్దిరాజు, ఏడిద సతీష్ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో జరిగిన మహిళాదినోత్సవంలో మాట్లాడుతున్న ఈటల జమున

మహిళల పాత్ర చాలా గొప్పది

- ఈటల జమున

మచ్చబొల్లారం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మానవ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మాజీ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని అల్వాల్ సర్కిల్ అంజనాపురి కాలనీలో బీజేపీ నాయకురాలు సుజాత ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మహిళలు మహా శక్తివంతులని, మానవాళికి మహిళలు పట్టు కొమ్మలని అన్నారు. మహిళగా మనకు ఎన్నో బాధ్యతలుంటాయని, అన్నింటిని సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి మహిళలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రతి భ, పద్మిని, సుజాత, రజనీకాంత్, అంజలీదేవి, ప్రసన్న, బీజేపీ సీనియర్ నాయకులు దుదుగుల వెంకటేష్, మల్లికార్జున్‌యాదవ్, అజయ్ రెడ్డి, ప్రదీప్, గోపి, గోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో అన్నదానం



బోయిన్‌పల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): న్యూబోయిన్‌పల్లి బాపూజీనగర్ శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలయ కమిటీ చైర్మన్, కంటోన్మెంట్ బోర్డు మాజీఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ప్రకాష్ భాటియా, ఆలయ కమిటీ నిర్వాహకులు అజిత్ కళ్యాణ్, దుర్గయ్య, రామారావు పాల్గొన్నారు.





బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
చిలుకానగర్‌లో విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న ములకలపల్లి రాజేష్ ముదిరాజు

యువత క్రీడలపై ఆసక్తి కనబరచాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న రఘుబాబు

మల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): నేటి యువత టెక్నాలజీ మాయలో క్రీడలను మరిచిపోతున్నారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ మున్సిపల్ మైదానంలో శాంతి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను శుక్రవారం రాత్రి పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలంటే సెల్‌ఫోన్లు పక్కనబెట్టి క్రీడలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. 65 ఏళ్లుగా మల్లాపూర్‌లో శాంతియూత్ క్లబ్ ప్రతిఏటా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రీడా పోటీలు నిర్వహించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్, శాంతియూత్ క్లబ్ సలహాదారుడు పైళ్ల ప్రవీణ్, నిర్వాహకులు కోయలకొండ రాజేష్, రఘు, ఎస్వీ శశి, సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజేతలకు నగదు పురస్కారం

ఉప్పల్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ హాజరై దుర్యోధన టీమ్ సభ్యులకు మొదటి బహుమతిగా రూ.20 వేల నగదు అందజేశారు. ద్వితీయ బహుమతి చందు టీమ్ సభ్యులకు రూ.10 వేలు అందించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నేరెడ్‌మెట్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని సైంటిస్టు అల్లంశెట్టి రఘుబాబు అన్నారు. శనివారం యాప్రాల్‌లోని మెహర్‌బాబాకాలనీలోని గరుడ బ్యాడ్మింటన్ అకాడమీలో అమరుడు అల్లంశెట్టి సత్యనారాయణ స్మారకోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, దేశ గౌరవాన్ని పెంపొందించే విధంగా క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు.